పుత్తూరులో నారాలోకేష్ యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గం పుత్తూరు మున్సిపల్ చిన్నరాజుకుప్పం వేంకటపేరుమాళ్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా వున్న ప్రాంగణంలో సోమవారం జనసందోహం మధ్య బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈసభకు నగరి నియోజకవర్గం లోని ఐదు మండలాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నాడం జరిగింది. ఈసందర్భంగా నారాలోకేష్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. ఈసభకు పుత్తూరు, నగరి నియోజకవర్గం నుండి పట్టణ అధ్యక్షులు రమేష్ బాబు, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి ఖాదర్ బాయ్ దేశమ్మగుడి మాజీ చైర్మన్ కృష్ణ రెడ్డి, టిఎన్టియుసి అధికార ప్రతినిధి జ్యోతి నాయుడు, జిల్లా కార్యదర్శి రోక్కం బాలజి మాజీ ప్రధానకార్యదర్శి గుణశేఖర్, బిసి సెల్ అధ్యక్షులు కస్తూరి మహల్ ఎల్.టి.యస్.రాజ , రాష్ట్ర బిసి సాదికార సమితి సభ్యులు యస్.యస్.కుమార్ ,మహిళ అధ్యక్షులు మీరా తెలుగుదేశం పార్టీ నాయకుడు భూపాల్ మున్నా పుత్తూరు ఆరవ వేపగుంట బాలాజీ మరియు తదితరులు, నగరి రూరల్ నుండి దామరపాకం బాలజి , సురేష్ నాయుడు, నారాయణ స్వామి నాయుడు , వరదరాజ యాదవ్ , పుత్తూరు పట్టణం నుండి జీవరత్నం నాయుడు, షణ్ముగరెడ్డి , దనపాల్ , పోతుగుంట విజయబాబు, పుత్తూరు రూరల్ నుండి రవికుమార్ వడమాల పేట నుండి యుగంధర్ నాయుడు లక్ష్మీ ప్రసన్న విజయపురం నుండి రమేష్ రాజు తదితరులు ఈ బహిరంగ సభకు నియోజకవర్గ ఇన్చార్జి గాలిభానుప్రకాష్,మరియు చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చిన్నబాబు ఆదేశాల మేరకు సభ ఏర్పాట్లకు తోడ్పాటు అందించారు. మరియు ప్రత్యేక ఆకర్షణగా మాజీ మంత్రి అమంనాద్ రెడ్డి, ఆర్థిక విశ్లేషకుడు నరసింహారెడ్డి , నెల్లూరు జిల్లా ఆనం వేంకటరమణ రెడ్డి పాల్గొనడం జరిగింది.

కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల నియోజక వర్గ మరియుఉపాధ్యాయ వర్గం, స్థానిక సంస్థల నియోజకవర్గం నకు సంబంధించి మార్చి 13 న ఎన్నికల నేప థ్యం లో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు నిమిత్తం సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తో కలిసి పరిశీలించారు .ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా స్ట్రాంగ్ రూమ్ లు , కౌంటింగ్ కేంద్రాల నిమిత్తం మొదట పి వి కె ఎన్ డిగ్రీ కాలేజ్, అపోలో మెడికల్ కాలేజ్,ఆర్ వి ఎస్ కాలేజ్, చిత్తూరు కొంగా రెడ్డి పల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ లోని భారత ఆహార సంస్థ (ఎఫ్ సి ఐ) గోడౌన్ లలో కౌంటింగ్ నిర్వహణ కు అనుకూలమైన చోట నిమిత్తం పరిశీ లించారు. ఎన్నికల నియమా వళి మేరకు స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు కాలేజీ లలో గల వసతులు, తదితర అంశాలను పరిశీలిం చారు. జిల్లా కలెక్టర్ వెంట చిత్తూరు ఆర్డీఓ రేణుక,చిత్తూరు,పూతల పట్టు తహసీ ల్దార్లు పార్వతి, విజయ భాస్కర్, సంబంధిత అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీఐ, కోర్టు కేసులు సకాలంలో పూర్తి చేయండి

- కమిషనర్ అరుణ

విశాలాంధ్ర -చిత్తూరు : నగరపాలక సంస్థ పరిధిలో ఆర్టీఐ దరఖాస్తులు, కోర్టు కేసులను సకాలంలో పూర్తి చేయాలని నగర కమిషనర్ అరుణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల పరిధిలో ఆర్టీఐ (సమాచార హక్కు చట్టం) దరఖాస్తులను సకాలంలో అందించాలని, శాఖాధిపతులు ప్రతివారం సమీక్ష నిర్వహించి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. కోర్టు కేసులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్తి పన్ను వసూళ్లపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వార్డుల వారీగా పాత బకాయిల వసూళ్లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్ను వసూళ్ల కోసం నిర్మించిన బృందాలు రోజూ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలన్నారు. గృహ నిర్మాణాల పైన నోడల్ అధికారులు, సూపర్వైజర్ అధికారులు, హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. వారాంతపు లక్ష్యాలను సాధించేందుకు ఇప్పటినుండే చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులను సమన్వయం చేసుకొని పనులు వేగంగా జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్ఓ డా.లోకేష్, ఎంఈ ధనలక్ష్మీ, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 16 నాటికి ఓటర్ల జాబితా పరిశీలన పూర్తిచేస్తాం

: శ్రీనివాసరావు

విశాలాంధ్ర - తిరుపతి : మండలి ఓటరు నమోదు దరఖాస్తులను స్వీకరణ నేటితో ముగించనున్నామని, పరిశీలనకు సంబంధించి ఈ నెల 16 లోపు పూర్తిచేస్తామని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు వివరించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అమరావతి నుండి అన్నిజిల్లాల డి ఆర్ ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా తిరుపతి కలెక్టరేట్ నుండి డి ఆర్ ఓ పాల్గొన్నారు. డి ఆర్ ఓ వివరిస్తూ నేడు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగిందని, పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు, ఆక్జలరీ (అనుబంధ) పోలింగ్ కేంద్రాల జాబితా సిద్ధమైందని రేపు చిత్తూరు జిల్లా కలెక్టర్ మరియు ఆర్.ఓ. వారికి సమర్పించనున్నామని తెలిపారు. పట్టబద్రుల , ఉపాధ్యాయ ఓటర్లకు సంబంధించి 639 పరిశీలన చేయాల్సి వుందని, సి ఇ ఓ నిర్దేశించిన మేరకు ఈ నెల 16 నాటికి పూర్తిచేస్తామని వివరించారు. ఈ నెల 14, 15 న సి.ఇ.ఓ. వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వార ఇవ్వనున్న మాస్టర్ ట్రైనర్ ల శిక్షణ పూర్తి అయిన వెంటనే జిల్లాలో ఇ ఆర్ ఓ లకు , పి ఓ ల , ఒపిఒ ల శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎ.ఒ. సుబ్రమణ్యం , ఎన్నికల తహసిల్దార్ పరమేశ్వర స్వామి , సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- క్రైమ్ బ్రాంచ్ సిఐ రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ నేరాల జాగ్రత్తలపై రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. సైబర్ నేరాలు ఎలా జరుగుతాయో వివరించారు. క్రైమ్ బ్రాంచ్ సిఐ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సుల నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతూ ఉన్నాయని, గుర్తు తెలియని నెంబర్ల నుండి సెల్ ఫోన్ లకు మెసేజ్లు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. మెసేజ్ లో లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. ఇప్పటికే అనేక సైబర్ క్రైమ్ నేరాలలో నిందితులను గుర్తించి వారి వద్ద డబ్బులు రికవరీ చేశామన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ దశరధ రామారావు, ఎస్సై బ్రహ్మనాయుడు, నరసింహారావు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాజకీయ పార్టీ నేతల సమావేశంలో కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి : గ్రాడ్యుయేట్, టీచర్స్, స్థానిక సంస్థల ఓటర్లు 1200 దాటిన పోలింగ్ కేంద్రాలలో అక్సలరీ పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటుకు, ఉన్న పోలింగ్ స్టేషన్ల ప్రస్తుత పేరును బట్టి పోలింగ్ స్టేషన్ల పేరు మార్పులు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో ఎం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటితో ఎం.ఎల్.సి. ఓటర్ల నమోదు పూర్తవుతుందని, ఇప్పటివరకు అందిన దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 23 నాటికి జాబితా సిద్ధం చేయనున్నామని, అభ్యంతరాలు ఉంటే వ్రాతపూర్వకంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించాలని సూచించారు. నేడు వివిధ పార్టీలు అందించిన వినతులను పూర్తి స్థాయిలో పరిశీలించి ఎన్నికల కమీషన్ కు నివేదించడం జరుగుతుందని డూప్లికేట్ ఓటర్ల తొలగింపు చేపట్టామని వివరించారు. ఈ సమావేశంలో సి.పి.ఎం , సి.పి.ఐ. ప్రతినిధులు వినతులను అందించారు. మార్చి 13 న జరగనున్న పోలింగ్ సమయం వల్ల 1200 ఓట్లు దాటిన పోలింగ్ కేంద్రాలకు అనుబంధ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని వివరించారు. ఈ సమావేశంలో తిరుపతి నగరపాలక కమీషనర్ అనుపమ అంజలి, ఆర్.డి.ఓ.లు గూడూరు కిరణ్ కుమార్, సూళ్ళురుపేట చంద్రముని, శ్రీకాళహస్తి రామా రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కోదండ రామిరెడ్డి, శ్రీనివాసులు,ఎ.ఈ.ఆర్.ఓ. లుగా ఉన్న తహాశీల్దార్లు గూడూరు లీలా రాణి, సూళ్ళురుపేట రవి కుమార్, వెంకటగిరి పద్మావతి, చంద్రగిరి శిరీష , తిరుపతి వెంకట రమణ , శ్రీకాళహస్తి జరీనా, సత్యవేదు సుబ్రహ్మణ్యం, ఈ.డి.టి. లు గూడూరు శిరీష, సూళ్ళురుపేట మస్తానయ్య, వెంకటగిరి అర్చన, చంద్రగిరి మోహన్ రెడ్డి , శ్రీకాళహస్తి ఉషారాణి, సత్యవేదు రవిచంద్ర, రాజకీయ పార్టీల ప్రతినిధులు బహుజన సమాజ్ పార్టీ శశి కుమార్, భారతీయ జనతా పార్టీ దయాకర్ రెడ్డి, సి.పి.ఐ నుండి రామానాయుడు, మురళీ, సిపిఎం నుండి మురళి, నాగరాజు, వై.ఎస్.ఆర్.సి.పి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ కళల పోషణకు టీటీడీ కృషి

- శిల్పకళాశాలలో మూడు రోజుల శిల్పకళా ప్రదర్శన

- అమ్మకాలను ప్రారంభించిన ఈవో ఎవి ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : అంతరించిపోతున్న శిల్పకళ సాంప్రదాయ సంగీత, నృత్య కళలను పోషిం చడానికి తిరుమల తిరుపతి దేవస్థానం కృషి చేస్తోందని ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. టీటీడీ శిల్ప కళాశా లలో మూడు రోజులపాటు నిర్వహించే శిల్పకళా ప్రదర్శన, అమ్మకాలను సోమవారం ఈవో ప్రారంభిం చారు. శిల్ప కళాశాల విద్యార్థులు తయారుచేసిన ఆలయ నిర్మాణం, శిల్ప, సుధా, దారు, లోహ శిల్పాలు, సాంప్రదాయ వర్ణ చిత్రాలు, కలంకారి చిత్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఈవో మాట్లాడుతూ, టీటీడీ అనేక హిందూ ధార్మిక కార్యక్రమాలతో పాటు, సాంఘిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోందనిచెప్పారు. ఇందులో భాగంగా 30 కి పైగా పాఠశాలలు, ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. శిల్పకళలో నైపుణ్యం సంపాదించిన వారికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. టీటీడీ శిల్ప కళాశాల నుంచి వెళ్లిన అనేక మంది విద్యార్థులు దేశ, విదేశాల్లో మంచి స్థాయిలో ఉన్నారని ఆయన చెప్పారు. విద్యార్థులు శిల్పకళలో ప్రావీణ్యం సాధించి, శిల్పకళను బతికిం చాలని ఉద్బోధించారు. శిల్ప కళాశాలలో కలంకారి కోర్సులో చేరే విద్యార్థులకు కూడా అడ్మిషన్ సమయంలో రూ. లక్ష డిపాజిట్ చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. శిల్ప కళాశాల నిర్వ హణ, పరిసరాల వాతావరణం చక్కగా ఉందని అధ్యాపకులను, విద్యార్థులను ఈవో అభినందిం చారు. జేఈవో సదా భార్గవి, డిఈవో భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి తో పాటు వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, విద్యార్థులు పాల్గొన్నారు.కాగా,ఫిబ్రవరి 15వ తేదీ వరకు రోజు ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు శిల్ప కళా ప్రదర్శన, అమ్మకాలు జరుగుతాయి.

భూతవాహనంపై శ్రీ కామాక్షి సమేత సోమస్కందమూర్తి

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజైన సోమవారం ఉదయం శ్రీ సోమస్కందమూర్తి, కామాక్షి అమ్మవారి సమేతంగా భూతవాహనంపై అభయమిచ్చారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది.పూర్వం క్రూరభూతాలు ప్రజలను బాధిస్తున్న వేళ పరమశివుని బ్రహ్మదేవుడు ఆ భూతాల నుంచి లోకాలను కాపాడమని వేడుకున్నారు. ఈ కార్యానికి నిర్జన ప్రదేశాలైన శ్మశానాలను తన ఆస్థానాలుగా చేసుకున్నాడు శివుడు. భూతాలను వశీకరించి శ్మశానాలలో ఉంచి బ్రహ్మసృష్టిని రక్షిస్తున్నాడని, నాటి నుండి "భూతపతి"గా కీర్తించే జీవులకు భయాలను తొలగించి శివుడు రక్షిస్తున్నాడని భక్తుల విశ్వాసం. అందుకు ప్రతీకగా లయకారుడుభూతవాహనంపై అభయమిచ్చారు.అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది.శ్రీసోమస్కందమూర్తి,శ్రీకామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పంచ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓశ్రీదేవేంద్ర బాబు, ఏఈఓ పార్థ సారధి, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

పొదుపు నగదు స్వాహా చేసిన లక్ష్మిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - తిరుపతి : తమ పేరు మీద పొదుపు రుణాలు తీసుకొని చల్లా లక్ష్మి కనపడకుండా పోయిందని బ్యాంకు వారు తీసుకున్న రుణాలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నాడని తమకు న్యాయం చేయాలంటూ గూడూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పొదుపు మహిళలు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యాలయ ఏవో కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పొదుపు సంఘం మహిళ మల్లీశ్వరి మాట్లాడుతూ చెన్నూరు గ్రామంలో 6వ సంఘ బంధం లో అనేక సంవత్సరాల నుంచి పొదుపు కట్టుకుంటూ ఉన్నామని సంఘ రుణాలు ఇప్పిస్తామని వీవోఏ సభ్యులందరితో సంతకాలు చేయించుకొని ఒక్కొక్క సభ్యురాలికి పదివేల రూపాయలు ఇచ్చిందని తెలిపారు. అయితే బ్యాంకు నుండి ఒక్కొక్క సభ్యురాలు పేరు మీద లక్ష రూపాయలు రుణం తీసుకొని తమకు సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యుల రుణాల డబ్బులతో లక్ష్మి గ్రామం నుంచి వెళ్లిపోయిందన్నారు. ఇటీవల ఆమె భర్తను గుర్తించి పోలీసులకు అప్పగించినా వదిలి వేశారన్నారు. తీసు కున్న రుణాలు చెల్లించాలని బ్యాంకుల వారు ఒత్తిడి చేస్తున్నారని వీవోఏను వెంటనే పట్టుకొని తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ వివరాలు ఇవ్వండి

- పార్లమెంట్ లో తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రశ్న



విశాలాంధ్ర-తిరుపతి : ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లోని ఉదయపూర్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ వివరాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని బ్లాక్‌లు ఏర్పాటుకు సంబంధించిన ప్రమాణాలను కలిగి ఉన్నాయా ఎస్టీ జనాభా ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒకటి కంటే ఎక్కువ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతినిస్తుందా అలా అయితే దాని వివరాలు మరియు కాకపోతే, దానికి గల కారణాలు తెలుపగలరు మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తోపాటుగా గత మూడు సంవత్సరాలలో కేటాయించిన నిధులు అలాగే ఉదయపూర్ జిల్లాలో ప్రారంభించబడిన కోసం కేటాయించిన నిధులతో పాటు రాష్ట్రం వారీగా వివరాలు ఇవ్వగలరు అని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రశ్నించగా కేంద్ర గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి రేణుకా సింగ్ సమాధానమిస్తూ ఎస్టీ జనాభా 50% అంతకంటే ఎక్కువ మరియు కనీసం 20 వేల మంది గిరిజన జనాభా ఉన్న ప్రతి బ్లాక్‌లోను ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని అలాగే 2025-26 నాటికి దేశవ్యాప్తంగా మొత్తం 740 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించినదని తెలియజేసారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఒకే జిల్లా నుండి ఒకటి కంటే ఎక్కువ బ్లాక్‌లలో ఏకలవ్య మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసుకొనేందుకు వెసులుబాటు ఉందని చెప్పారు. ఫలితంగా ఒక జిల్లాలో ఒకటి కంటే ఎక్కువ ఏకలవ్య మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయవచ్చు అన్నారు. ఇప్పటి వరకు ఉన్న లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ మరియు రాజస్థాన్‌లోని ఉదయపూర్ జిల్లాలో మంజూరైన ఏకలవ్య స్కూళ్ల సంఖ్య వరుసగా 28 మరియు 08 అని ఈ స్కూళ్లన్నీ పని చేస్తున్నాయని నివేదించబడిందని తెలియజేసారు. నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ పథకం కింద నిధులు విడుదల చేయబడిందని ఇది ఒక స్వయంప్రతిపత్త సంస్థ అని దీని ద్వారా ఏకలవ్య స్కూల్స్ నిర్మాణానికి మరియు పాఠశాలల నిర్వహణకు పునరావృతమయ్యే ఖర్చులకు వారి అవసరాలకు అనుగుణంగా నిధులను విడుదల చేస్తుందని చెప్పారు. అలాగే నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (ఎన్ఇఎస్ టిఎస్) పథకం కింద ప్రస్తుత సంవత్సరం మరియు గత 3 సంవత్సరాలలో 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.16.21కోట్లు, 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.1200 కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.1057.74 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో (07-02-2023 వరకు) రూ.1465.27 నిధులు విడుదల చేయబడ్డాయని తెలియజేసారు.

సింహ వాహనసేవలో ఆకట్టుకున్న చండ మేళం

విశాలాంధ్ర- తిరుపతి : శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం సింహ వాహనసేవలో చండ మేళం, కోలాటం, చక్క భజనలు తదితర కళాప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. 38 ఏళ్లుగా కేరళ గోవిందమణి చండమేళం కేరళ రాష్ట్రం కొల్లాం ప్రాంతంలోని కొడగల్‌కు చెందిన శ్రీ గోవిందమణి బృందం 38 ఏళ్లుగా చండమేళం(కేరళ డ్రమ్స్) వాయిస్తున్నారు. శ్రీనివాసమం గాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో కేరళ డ్రమ్స్ బృందంలో మొత్తం 13 మంది కళాకారులు ఉన్నారు. వీరు డ్రమ్స్, తాళాలు లయబద్ధంగా వాయిస్తూ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తూ నృత్యం చేస్తారు. ఈ వాయిద్య ప్రదర్శన ఎంతో వినసొంపుగా ఉంటుంది. వీరు టీటీడీ ఆధ్వర్యంలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతి శ్రీ కపిలేశ్వరాలయం, శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, శ్రీ కోదండరా మాలయం, అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్నవేంకటేశ్వరాలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లోనూ చండ మేళం వాయిస్తారు.అదేవిధంగా, మార్కాపురంకు చెందిన రంగస్థల కోలాట భజన బృందములోని 7 నుండి 12 సంవత్సరాల వయస్సు గల విద్యార్థిని విద్యార్థులు కోలాటం ప్రదర్శనచేశారు. చంద్రగిరిసమీపంలోని మదమపల్లికిచెందిన 15మందికళాకారులుచక్కభజనలు,ఏలూరు,తిరుపతికి చెందిన భజన బృందాల కోలాటం నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

స్విమ్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మూర్ఛవ్యాధి దినోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) లో సోమవారం అంతర్జాతీయ మూర్ఛవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని స్విమ్స్ న్యూరాలజి విభాగం ఇండియన్ ఎపిలెప్సీ అసోసియేషన్, తిరుపతి ఆధ్వర్యంలో స్విమ్స్ డైరెక్టర్, వైసేన్సర్ అండ్ ఇండియన్ ఎపిలెప్సీ అసోసియేషన్, ప్రెసిడెంట్ డాక్టర్ బి. వెంగమ్మ ఆధ్వర్యంలో మూర్ఛవ్యాధిపై విద్యార్థుల కోసం అవగాహనా కార్యక్రమం మరియు అవగాహనా ర్యాలీని విజయవంతంగా నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. తిరుపతి జిల్లా, ఏర్పేడు మండలం, పాపానాయుడుపేట గ్రామంలో జడ్.పి. హైస్కూల్‌లో అంతర్జాతీయ మూర్ఛవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్, వైసేన్సర్ అండ ఇండియన్ ఎపిలెప్సీ అసోసియేషన్, ప్రెసిడెంట్ డాక్టర్ బి.వెంగమ్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండవ సోమవారం మూర్ఛవ్యాధి దినోత్సవం నిర్వహించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు ఇంటర్నెషనల్ ఎపిలెప్సి వారి సూచనల మేరకు ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ మూర్ఛవ్యాధి దినోత్సవాన్ని పాపానాయుడుపేట జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో నిర్వహించినందుకు స్కూల్ హెడ్ మాస్టార్ జయకుమార్రెడ్డి కి, స్విమ్స్ నర్సింగ్ ఫ్యాకల్టీని అభినందించారు. అనంతరం మూర్ఛవ్యాధి దినోత్సవ కార్యక్రమంలో భాగంగా స్విమ్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థులచే మూర్ఛవ్యాధిపై అవగాహన కల్పిసస్తూ లఘునాటిక (స్కిట్) ను ప్రదర్శించారు. మూర్ఛవ్యాధి లక్షణాలు ఎలా వస్తుంది? అపోహలు? చికిత్సా విధానం వీటన్నంటిని వివరించే విధంగా సాగిన నాటిక అందరిని ఆకట్టుకుంది. ఎపిలెప్సీ సాధారణ మెదడుకు సంబంధించి ప్రత్యేక లక్షణాలతో కూడిన వ్యాధి అని, ఈ వ్యాధి పేద, ధనిక బేధము లేకుండా ఏ వయస్సు వారికైనా వస్తుందని తెలిపారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే, 40శాతం వరకు వ్యాధిని నివారించవచ్చునని వివరించారు. వ్యాధి తీవ్రతను బట్టి, రోగి వయస్సును బట్టి 3 నుండి 5 సంవత్సరాల వరకు మందులను వాడవలసి ఉంటుందని, ఇండియన్ ఎపిలెప్సీ అసోసియేషన్ సహకారంతో స్విమ్స్ 1999వ సంవత్సరం నుండి దాతల సహాయంతో ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మూర్ఛవ్యాధి పై అనేక అపోహలు, మూఢ నమ్మకాలు సమాజములో నెలకొని ఉన్నాయని తెలిపారు. గతములో మూర్ఛవ్యాధికి గురైన వారు అనేక వివక్షలకు, వారి ప్రతిష్టకు కళంకము గురవుతున్నారని, ప్రస్తుతం వైద్య రంగంలో వస్తున్న మార్పుల వలన ప్రజలకు అవగాహన పెరిగి అనుభవజ్ఞులైన వైద్యుల దగ్గరకు వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్నందున తద్వారా ఈ వ్యాధి క్రమం తప్పకుండా మందులను తగిన పరిమాణంలో వాడడం వలన ఆరోగ్యవంతులు కావచ్చునని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు, మానసిక రుగ్మతలు మూర్ఛవ్యాధికి ప్రధాన కారణాలుగా వుంటున్నాయన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మూర్ఛవ్యాధి ఖచ్చితమైన నిర్ధారణ పరీక్షలు జరిపి ఖచ్చితమైన కారణాలు తెలుసుకొన్న తరువాతనే చికిత్సను ప్రారంభించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాపానాయుడుపేట స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు స్విమ్స్ డైరెక్టర్, వైసఛాన్సర్ డాక్టర్ బి. వెంగమ్మ ని శాలువతో ఘనంగా సత్కరించారు. స్విమ్స్ డైరెక్టర్ మరియు వైస్ ఛాన్సర్ డాక్టర్ బి. వెంగమ్మ అధ్యక్షతన ఎపిలెప్సీ అవగాహనా ర్యాలీని జెండా ఊపి స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం నుండి శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల వరకు మూర్ఛవ్యాధిపై ఎం.బి.బి.ఎస్., నర్సింగ్ విద్యార్థులచే అవగాహన ర్యాలీ కొనసాగింది. తదనంతరం పద్మావతి మహిళా వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీ లో అంతర్జాతీయ మూర్ఛవ్యాధి 2023 థీమ్ "ది స్టిగ్మా పీపుల్ లవింగ్ విత్ ఎఫిలిప్సి ఫేస్ అరౌండ్ ది వరల్డ్" అనే అంశంపై విద్యార్థినీలకు డాక్టర్ బి.వెంగమ్మ పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధారాణి, ఎపిలెప్సీ సభ్యులు , నర్సింగ్ సిబ్బంది హేమలత, వరలక్ష్మి, స్విమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నర్సింగ్ అధ్యాపకులు, వి. రాజశేఖర్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.ఆర్ యం.ఎస్.డబ్ల్యు. ప్రసాద్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ఏనుగులకు భయపడి బీడుభూములుగా వదిలేసిన రైతులు

పలమనేరు-విశాలాంధ్ర : రూరల్ మండలంలోని ముసలమడుగు అడవిసమీప గ్రామాలైన కాలవపల్లి దొమ్మరపాపమ్మ గుడి పక్కనున్న చెరువుక్రింద పెద్దూరు కొత్త చెరువు క్రింద ఉన్న ఆయకట్టు రైతులకు చెందిన సుమారు 120 ఎకరాలపైన వ్యవసాయ భూములు పూర్తిగా బీడుభూములుగానే వదిలేరు.అలాగే మొసలిమడుగు గ్రామసమీపాన గల చెరువుల క్రింద వున్న ఆయకట్టు రైతులకు చెందిన సుమారు 90 ఎకరాలపైన సారవంతమైన భూములు కూడా గత రెండు సంవత్సరాలుగా ఇప్పటికీ బీడుభూములుగానే వదిలేశారు. ఈ గ్రామంలో గతంలో ఎప్పుడూ వరి పంటలే ఎక్కువగా పండించి రైతులకు కావలసి ధాన్యాన్ని పెట్టుకుని మిగిలిన ధాన్యాన్ని అమ్ముకునేవారు. ఇప్పుడు రెండు సంవత్సరాలుగా ఈ ఏనుగులకు భయపడి పూర్తిగా బీడుభూములుగా వదిలేయడం వలన పంట పండించే రైతులకు కూడా తినెందుకు వడ్లు లేక ఒక కింటాలు వడ్లు ధర 2200 రూపాయలకు ఇప్పుడు కొనుక్కుని తింట్టున్నారు. గత మూడు సంవత్సరాలు పుష్కలంగా వర్షాలు కురుస్తున్నాయి. చెరువులలో బోరు బావులలో పుష్కలంగా నీరు(ఉన్నా అల్లుడు నోట్లో శనే) అనే సామిత లాగా ఈ అటవిసమీప ప్రాంతాల్లోని రైతుల పరిస్థితి పంటపెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పులుచేసి వేసిన పంటలపై ప్రతినిత్యం గుంపులవారీగా ఏనుగులు వచ్చి వేసినపంటలు చేతికందకనే నష్టపరుస్తూన్న కారణంగా ఈ ప్రాంత రైతులు పూర్తిగా నష్టపోతూనేవున్నారు.ఈ పంటనష్టాలకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారమైనా ఆదుకుంటుందని అనుకుంటే అదికూడా అంతంత మాత్రమే ఎకరాకు వెయ్యి. రెండువేలతో సరిపెట్టి చేతులు దులుపుకుంట్టున్నారే కాని ప్రస్తుతం ఒక ఎకరా వరిపంట పెట్టుబడుల ఖర్చు కనీసం 50 వేలనుండి 55 వేల రూపాయలు ఖర్చులు పెట్టాలి.కాని ప్రభుత్వం పంటనష్టాలకు తగిన నష్టపరిహారం ఇవ్వకపోవడంతో ఎప్పుడో గత 2014 వ సంవత్సరం ప్రవేశపెట్టిన పాత జీఓనే ఇప్పటికి కొనసాగిస్తూ రైతులను మోసగిస్తున్నారు. ప్రస్తుత పంటలవారీగా పంటపెట్టుబడుల అంచనాలతో మార్కెట్ రేటు ప్రకారం కొత్త జీఓను ప్రవేశపెట్టి ఆ జీఓ ప్రకారం ఇవ్వాలని లేక పక్కనున్న తమిళనాడు రాష్ట్రంలో ఎకరా వరి పంటకు 24 వేల రూపాయలు ఇస్తున్నారు. అదే కర్నాటక రాష్ట్రంలో కూడా 62 రకరకాల పంటలకు నష్టపరిహారం చెల్లిస్తూ గత 20 రోజులకు ముందు పాత జీఓను రద్దుపరచి కొత్త జీఓను ప్రవేశపెట్టి ఆంతకు రెండింతలు రెట్టింపు చేసింది. ఇక్కడ మన ప్రభుత్వం ఇవేమీ చేపట్టక పాత జీఓనే కొనసాగిస్తూ కనీసం ఆ జీఓ ప్రకారం కూడా ఇవ్వక రైతులను ఆత్మహత్యలకు గురిచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాత జీఓను రద్దుపరచి పక్కనున్న తమిళనాడు కర్నాటక రాష్ట్రాలలో ఇస్తున్న విధంగా ఇక్కడ కూడా ఏనుగులవలన పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించి పెండింగులో ఉన్న సోలార్ ఫెన్సింగ్ పనులను వెంటనే ఏర్పాటు చేసి అటవిసమీప రైతులను ఏనుగుల బారినుంచి కాపాడాలని రైతులు కోరుతున్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించాలి:ఎంపిపి

విశాలాంధ్ర-కార్వేటినగరం: జిల్లా స్థాయి క్రీడల్లోనే కాకుండా రాష్ట్ర స్థాయి క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. సోమవారం జిల్లా విద్యాశిక్షణా సంస్థలో వారం రోజులు జిల్లా విద్యాశిక్షణ సంస్థ(డైట్)లో వాలీబాల్ క్రీడలపై శిక్షణపొందిన అండర్-14 విభాగం ఉమ్మడి జిల్లాలోని 38 మంది బాల, బాలికలకు ఎంపీపీ లతబాలాజీ క్రీడా దుస్తువులను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన బాల, బాలికలకు డైట్లో క్రీడా నైపుణ్యత కలిగిన పీఈటీలతో శిక్షణ కల్పించడం ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సాహిస్తూ వారికి వారం రోజుల పాటు భోజనం, వసతి కల్పించడమే కాకుండా క్రీడా దుస్తువులు వితరణ చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీకి విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో రుణపడి ఉండాలన్నారు. అదే విధంగా శిక్షణ కల్పించడానికి అవకాశం కల్పించిన ఇన్చార్జీ ప్రిన్సిపాల్ చెంగల్రాజుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్కూల్ గేమ్స్ ఫెడరేష్ సెక్రటరీ సురేష్బాబు మాట్లాడుతూ 14 నుంచి 16వ తేదీ వరకు పల్నాడు జిల్లా, నర్సారావుపేట క్రీడా మైదానంలో నిర్వహించే అండర్-14 రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడల రాణించి జిల్లా, పేరును మారు మోగించాలని క్రీడా విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కృపావతి, పీఈటీలు గంగాధరం. జయప్రద, గీతలక్ష్మీపతి, విజయ్, వేణుగోపాల్, పలువురు పాల్గొన్నారు.

నిర్దేశ సమయంలో లక్ష్యాన్ని పూర్తి చేయండి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: నిర్దేశించిన సమయంలో గా ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీదేవి అన్నారు సోమవారం నాడు నెల్లేపల్లి నాసంపల్లి జగనన్న హౌసింగ్ కాలనీ లను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె ఇంటి నిర్మాణ దారులతో మాట్లాడుతూ ఉగాది లోపల నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని అదేవిధంగా సకాలంలో అన్ని బిల్లులు చెల్లిస్తున్నామని మీకు ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే తక్షణ పరిష్కరిస్తామని అన్నారు అదేవిధంగా హౌసింగ్ సిబ్బంది కూడా లబ్ధిదారులతో మాట్లాడి వారికి బ్యాంకు ద్వారా రుణ సదుపాయం ఏర్పాటు చేసి త్వరగా లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

దేశాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర

విశాలాంధ్ర - కార్వేటినగరం: దేశాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి తెలిపారు. సోమవారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సీ.ఎన్.లత ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి, డాక్టర్ సీ.ఎన్. లత మాట్లాడుతు భారతదేశపు నైటింగేల్ గా ప్రసిద్ధి చెందిన సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురష్కరించుకుని జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. పితృస్వామ్య భారత సమాజం లో మహిళల హక్కులను గురించి చెప్పడానికి సరోజినీ నాయుడు చేసినా అసమానమైన కృషిని గుర్తు చేసుకున్నారు. అప్పటినుంటే దేశంలో సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో మహిళలకు గుర్తింపు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకలు జే. విష్ణుప్రియ, లావణ్య, జేపి పావులూరి అశ్విని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో కాన రాని ఎన్నికల నియమావళి

విశాలాంధ్ర - వి. కోట : రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన శాసనమండలి ఎన్నికల నియమావళి ని మండలంలో సంపూర్ణంగా అమలు పరచిన దాఖలాలు కానరాలేదు. అనేక పార్టీలకు చెందిన బ్యానర్లు, జెండాలు ఎక్కడ కనబడితే అక్కడ విచ్చల విడిగా దర్శనమిస్తున్నాయి. ఈ విషయమై అధికారులకు తెలియజేసినా ప్రయోజనం శూన్యం.

కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు జే.రామచంద్రయ్య డిమాండ్

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు కార్పొరేషన్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయం ముందు సోమవారం కార్మికులు రిలే దీక్ష లు చేపట్టారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు జే.రామ చంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు లు దీక్షను ప్రారంభించి మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అనేక దఫాలుగా అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంతో ఈరోజు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రిలే దీక్షలో చేపట్టవలసి వచ్చిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న కమిషనర్ కు ,ప్రస్తుతం ఉన్న కమిషనర్ కు రాతపూర్వకంగా తెలియజేసినప్పటికీ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి కాలయాపన చేయడం అన్యాయం అన్నారు ఒకే పని చేస్తున్న కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు తక్కువ జీతాలు చెల్లించడం శోచనీ మన్నారు వారి ఇష్టానుసారం ఎవరు పడితే వాళ్ళు కావలసిన సిబ్బంది కన్నా అవసరం లేకున్నా కార్మికులను ఎక్కువ మంది పెట్టుకొని పనిచేస్తున్నటువంటి కార్మికుల జీతాలలో కోత కోసి వారి కడుపు కొట్టడం ఎంతవరకు సమంజసంమన్నారు. గత మూడు ,నాలుగు సంవత్సరాలుగా లక్షలాది రూపాయలు కార్మికులు నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు గత నాలుగు సంవత్సరాలుగా ఇవ్వవలసిన యూనిఫారం ,నూనె, చెప్పులు ,సోపులు ,మంజూరు చేయకుండా కాలయాపన చేస్తూ అడిగినప్పుడల్లా టెండర్ పిలిచాము వస్తుందని అధికారులు నమ్మ పలకడం సరైనది కాదన్నారు. కార్మికులు చనిపోతే మానవతా దృక్పథంతో అధికారులు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించడం లో అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధాకర మన్నరు .చనిపోయిన కార్మికునికి దహన క్రియల కోసం ప్రభుత్వం ఇస్తున్న ఖర్చులను కూడా ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. ప్రతి కార్మికునికి పిఎఫ్ ,ఈఎస్ఐ అమలు చేసి, ఈఎస్ఐ కార్డు, పిఎఫ్ స్లిపు లు అందజేయాలని అన్నారు. పారిశుద్ధ్యం పరిశుభ్రత లో భాగంగా చెత్త ట్రాక్టర్ కు ముగ్గురు కార్మికులను నియమించాలని ,ట్రాక్టర్ డ్రైవర్లకు, క్లాప్ ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ జీవో ప్రకారం జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు పెండింగ్లో ఉన్నటువంటి హెల్త్ అలవన్స్ మంజూరు చేయాలని, ప్రతి కార్మికునికి గుర్తింపు కార్డు మంజూరు చేయాలని , పనిముట్లు ఇవ్వాలని,పుష్కట్ రిపేరు చేసి డస్ట్ బీన్ సరఫరా చేయాలని ,మట్టి తీయడానికి బండి ఏర్పాటు చేయాలని తదితర న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మణి,దాసరి చంద్ర, రమాదేవి, రఘు, జయశంకర్, వినాయక, సురేష్ ,శోభన్ బాబు, పరదేశి ,వినోద్, సుగుణ, సుకన్య, రమణి ,చిత్రా ,బుల్లెమ్మ, సుభాషిని, ప్రవీణ్,ఈశ్వరన్ ,సుబ్రహ్మణ్యం, అధిక సంఖ్యలో ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం కు ఓటమి భయం..!

- జీడీ నెల్లూరు లో యువగళం సక్సెస్ - అంతర్మథనంలో వైకాపా నాయకులు - విలేకరులతో ఎన్ బి సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర - వెదురుకుప్పం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువగళం జీడీ నెల్లూరు నియోజకవర్గం లో ఈనెల 9 వతేదీ నుంచి 12 వతేదీ వరకు జరిగిన పాదయాత్ర భారీ జనంతో గ్రాండ్ సక్సెస్ కావడం తో వైకాపా శ్రేణుల్లో కలవరపాటు మొదలయిందని టిడిపి రాష్ట్ర అధికారప్రతినిది ఎన్ బి సుధాకర్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ..పాదయాత్ర లో లోకేష్ బాబు క్రేజ్ వైకాపా నాయకుల్లో చర్చలకు దారితీసిందన్నారు.డిప్యూటీ సీఎం నారాయణస్వామి కి ఇప్పటి నుంచే ఓటమి భయం పట్టుకుందని చెప్పారు.అడుగడుగునా పోలీసులు ఆంక్షలు పేరుతో ఇబ్బందులు పెడుతున్నప్పటికి భారీ జన సందోహం తో లోకేష్ బాబు దూసుకెళ్తున్నారన్నారు.నియోజకవర్గంలో ని ఎర్రదొంగలు,ఇసుక మాఫియా,భూ మాఫియా లకు పాదయాత్ర ప్రభంజనం చూసి 2024 లో టీడీపీ కి అధికారం తధ్యం అని కలవరపాటు కు గురవుతున్నారని అన్నారు.ఇప్పటికే వైకాపా లో వర్గ విభేదాలతో డిప్యూటి సీఎం కు దూరమవుతున్నారన్నారు.టిడిపి లో పాదయాత్ర ముందు కొంత సమన్వయ లోపం ఉన్నప్పటికీ యువగళం పాదయాత్ర తో ఏకతాటిపైకి వచ్చి రాక్షస పాలన అంతమొందించడమే లక్ష్యంగా సైనికుల్లా పనిచేసేందుకు తమ్ముళ్లు నడుంబిగించారన్నారు.ఏదిఏమైనా యువగళం పాదయాత్ర దిగ్విజయం కావడం తో జీడి నెల్లూరు నియోజకవర్గం వైకాపా శ్రేణుల్లో ఓటమి భయం పుట్టిందని ఆయన అన్నారు.

ఎస్సి ,ఎస్టి స్మశానాలకు జగనన్నతోనే మహర్దశ

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఎస్సీ, ఎస్టీల స్మశానాలకు జగనన్న ప్రభుత్వం తోనే మహర్దశ కలుగుతున్నాయని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. సోమవారం బంద్రేవుకాలనీకి నూతనంగా ఏర్పాటు చేసిన స్మశానవాటిక స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు స్మనవాటికలు లేకుండా కాలువ గట్లు, రోడ్లపై దహన క్రియలు జరుపుకునే వారని అన్నారు. బంద్రేవు కాలనీ గ్రామస్తులు గతంలో స్మశానవాటిక కోసం మృత దేహాన్ని జాతీయ రోడ్డుపై ఉంచి ధర్నాలు చేసిన రోజులు ఉన్నాయని అన్నారు. నేడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రతి ఎస్సీ ఎస్టీ కాలనీలకు అన్ని మౌళిక వసతులతో కూడిన స్మశాన వాటికలు ఏర్పాటుకు కృషి చేస్తోందన్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో మండలంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ కాలనీలకు పూశానవాటికల కోసం స్థలాలు పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే సుద్దగుంట గ్రామస్తులకు ఏర్పాటు చేసిన స్మశానవాటికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ తస్వీనికి ధనంజయ వర్మ, కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి. ఎంపిటీసీ ధన్రాజ్, వీఆర్వో, లేరు. గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎంపీడీవో సుగుణమ్మ అన్నారు. పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలను ఎప్పటికప్పుడు చేపట్టాలని, పంచాయతీ ఆదాయవనరులు పెంచే విధంగా డంపింగ్ యార్డ్ ల ద్వారా సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని వేగంగా చేపట్టాలని అన్నారు. ఇంటి పన్ను వసుళ్లను వంద శాతం పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో యువోపిఆర్డి రాజశేఖర్ బాబు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సోమిరెడ్డిని సన్మానించిన ముస్లిం నాయకులు



విశాలాంధ్ర కార్వేటినగరం : నారా లోకేష్ బాబు ఆదివారం పాదయాత్రలో భాగంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని రాష్ట్ర మైనారిటీ మీడియా కోఆర్డినేటర్ ఎస్ పర్వేజ్ సాల్వ్ కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండల మైనారిటీ అధ్యక్షులు షబీర్, జీడి నెల్లూరు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు నౌషాద్ ఆయన సన్మానించారు ఈ సందర్భంగా టిడిపి పార్టీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఫోటో మాజీ మంత్రి సన్మానిస్తున్న దృశ్యం.

వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్గా షేక్ రఫీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: వైస్సార్సీపీ మండల సోషల్ మీ డియా కన్వీనర్గా షేక్ రఫీని నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదే శాలు అందినట్లు వైఎస్సార్ సీపీ మండల క న్వీనర్ ధనంజయవర్మ తెలిపారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించేందుకు సహకరించిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎంపీపీ లతబాలాజీ , మండల క న్వీనర్ ధనంజయవర్మకు కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతాయుతంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

గృహసారధి పై ఇనుపరాడ్ల తో దాడి

విశాలాంధ్ర: చిత్తూరు :చౌడేపల్లి మండలం,చారాల గ్రామం లో గుండ్లపల్లి కృష్ణప్ప (70) అనే గృహసారధి పై అదే గ్రామానికి చెందిన తోటి రెడ్డిమోహన్ (25) పాతకక్షల నేపత్యం లో ఇనుపరాడ్డు తో దాడి చేశాడు.కృష్ణప్ప తలకు బలమైన గాయం అయ్యింది.పోలీసులకు పిర్యాదు చేశారు.

షేక్ నూరుల్లాకు డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-చౌడేపల్లి: చౌడేపల్లి మండలం,దాదేపల్లెకు చెందిన షేక్ రఫీ మరీయు షేక్ గుల్జార్ బీల కుమారుడు షేక్ నూరుల్లాకు చెన్నైలోని మద్రాస్ విశ్వవిద్యాలయం ఉర్దూ విభాగం పీహెచ్ డి పట్టాను సోమవారం ప్రదానం చేసింది.ఈ థీసిస్ అరబిక్,పర్షియన్ అండ్ ఉర్దూ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఖాజీ హబీబ్ అహ్మద్ పర్యవేక్షణలో తన ప్రాజెక్టుని విజయవంతంగా పూర్తి చేశాడు.దీంతో నూరుల్లా డాక్టరేటును అందుకున్నాడు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,స్నేహితులు, సహచరులు మరియు కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేసి,అభినందించారు.ఈ సందర్భంగా నూరుల్లా మాట్లాడుతూ తమ ప్రొఫెసర్ ఎంతో ప్రోత్సహించాడని దీంతో తన పిహెచ్ డి విజయవంతంగా పూర్తయి డాక్టరేట్ వరించిందన్నారు.భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేయడంపై దృష్టి సారిస్తానని ఆయన స్పష్టం చేశారు.తనకు డాక్టరేట్ రావడానికి సహకరించిన తల్లిదండ్రులు, స్నేహితులు,అధ్యాపకులు,ప్రొఫెసర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

ఎస్సీ ఎస్టీలకు మౌలిక వసతులతో స్మశానవాటికలు ఏర్పాటు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మౌలిక వసతుల తో స్మశానవాటికలు ఏర్పాటు చేస్తున్నారని సర్పంచ్ పోకల ఉమాదేవి గంగయ్య, ఎంపీటీసీ పోకల చంద్ర అన్నారు. పులిచెర్ల మండలం దిగువ పోకల వారి పల్లి పంచాయతీ అశోక్ నగర్ కాలనీలకు నూతనంగా ఏర్పాటు చేసిన స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్, మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యంమని అన్నారు. టిడిపి హయాంలో ఎస్సీ ఎస్టీలకు స్మశానవాటికలు లేకుండా కాలవగట్లు రోడ్లపై దహన క్రియలు జరుపుకునే వారని అన్నారు. నేడు వైఎస్సార్సీపి అది ప్రభుత్వం ప్రతి ఎస్సీ ఎస్టీ కాలనీలకు అన్ని మౌళి కోసం ఏర్పాటుకు కృషి చేస్తుందన్నారు. ఎంపీటీసీ పోకల చంద్ర మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో ఎస్సీ, ఎస్టీ కాలనీలకు స్మశాన వాటికల స్థలాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, నాయకులు ప్రసాద్,విఆర్ఓ శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం రెడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఎంబిబిఎస్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

పలమనేరు-విశాలాంధ్ర: గంగవరం మండలంలోని కల్లుపల్లి గ్రామానికి చెందిన దళిత నాయకుడు సామాజిక సేవా కార్యకర్త కె,చిన్న హేమ దంపతుల కుమార్తె అయిన కె కార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా పలమనేరు ఏరియా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ డ్రెస్ గోల్డ్ రింగ్ చిన్నారికి ఇవ్వడం జరిగింది. అనంతరం చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నరేష్,హేమ, శ్యామల, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 194అర్జీలు

విశాలాంధ్ర -చిత్తూరు: స చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో 194 అర్జీలు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, తెలిపారు జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎన్.వెంకటేశ్వర్, డి.ఆర్.ఓ ఎన్. రాజశేఖర్ లతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన ఈనెల 16న కల్లూరులో జరుగు పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్, ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. మంత్రి పర్యటనకు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, గృహ సారధులు, సచివాలయకన్వీనర్లు వాలంటీర్లు పాల్గొనాలని అన్నారు. ఈసమావేశంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, మంత్రి పిఏ మునితుకారం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజ ప్రసాద్, సచివాలయాల కన్వీనర్ మురవత్ భాష, వైసిపి నాయకులు నాదముని రెడ్డి ,గోవిందరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

పలమనేరు-విశాలాంధ్ర :క్రీడలతో మానసిక ఉల్లాసంగా ఉంటుందని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్ షా తెలిపారు.ఫ్రెండ్స్ ప్రీమియం లీగ్ తరపున కిషోర్ నిర్వహించిన లెదర్ బాల్ టోర్న్మెంట్ లో ఫైనల్ ఫాల్కన్స్ వింగ్స్ టీమ్ సూపర్ కింగ్స్ ను ఓడించి విజేతగా నిలవడం జరిగింది. ప్రైజ్ మణి, పర్టిక, ఖ్యాటిక లు ఇవ్వడం జరిగిందనారు.విన్నర్స్ ట్రోఫీని స్వగృహ స్వీట్స్ యజమాని శివ, రఘునాథ్,రంజిత్ షా, సుబ్రమణ్యం, హరికృష్ణ గారి చేతుల మీదుగా విన్నర్ కెప్టెన్ షోయబ్ కు అందించడం జరిగిందనారు. రన్నర్స్ ట్రోఫీ ని హరి గారి చేతుల మీదుగా సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్ నూతన్ కు అందించడం జరిగింది. మాన్ ఆఫ్ ద మ్యాచ్ గా షోయబ్ నిలవడం జరిగిందనారు.

ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - పాలసముద్రం: ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో విద్యావతి అన్నారు సోమవారం తొట్టి కండిగ జగనన్న హౌసింగ్ కాలనీ నీ ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నదని అదేవిధంగా కాలనీలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని కాబట్టి త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు అదేవిధంగా హౌసింగ్ సిబ్బంది కూడా లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం ఉగాది నాటికల్లా పూర్తిచేయాలని ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హౌసింగ్ సిబ్బందిని ఆమె ఆదేశించారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ దాము ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర -చిత్తూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ గుండె నొప్పితో మరణించిన తెలిసిందే. సోమవారం జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, ఏ ఎస్ పి జగదీష్ లు మృతిని భార్య అయిన లతా కు ఐడి ఆర్ ఎఫ్ నిధి నుంచి లక్ష రూపాయలు, ఫ్లాగ్ ఫండ్ ద్వారా 25000, విడో ఫండ్ కింద 50 వేల రూపాయలను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖ ద్వారా రమేష్ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ యూనియన్ నేత ఉదయ్ కుమార్, క్లర్కు సాగర్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీ కేంద్రం బృందం పర్యటన

విశాలాంధ్ర - ఐరాల : పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం లోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లోని పలు పనులను కేంద్ర ఉపాధి హామీ తనిఖీ బృందం పర్యటించి మండలంలో కాణిపాకం దగ్గర అవెన్యూ ప్లాంటేషన్, 35 ఎల్లంపల్లి దగ్గర జామ చెట్లు, ఐరాల పంచాయతీలలో డ్రాగన్ ఫ్రూట్స్, పాత పాల్యం పంచాయతీ లో మల్లెపూలు చెట్లు పలు పనుల తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఐరాల మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పట్ల హర్షం వ్యక్తం చేసి ఉపాధి హామీ ఎపిఓ సంధ్యారాణిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కేంద్రానికి బృందం, ఎంపీడీవో నిర్మలాదేవి, ఐరాల మండల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా ఒకరి మృతి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట- కమ్మపల్లి మార్గంలో ట్రాక్టర్ బోల్తా పడడంతో ఒకరు మృతి చెందినట్లు కల్లూరు ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డి తెలిపారు. దేవళంపేట పంచాయతీ మిట్ట మీద రాచపల్లె ఎస్ .టి కాలనీ కి చెందిన కృష్ణ (42) మామిడి చెట్లకు మందు పిచికారి చేయడానికి ట్రాక్టర్ లో వెళ్తుండగా కమ్మ పల్లె సమీపంలో ట్రాక్టర్ ట్రాలీ వూడి పోవడంతో కృష్ణ కింద పడిపోయి అక్కడకక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రొంటకుంట్ల దళితులపై వివక్ష చూపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గంగవరం:గంగవరం మండలంలోని రొంటకుంట్ల గ్రామానికి చెందిన దళితులపై వివక్ష చూపుతూ మానసిక క్షోభకు గురి చేస్తున్న అగ్రకుల పెత్తందారి కుటుంబంపై చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని జాతీయ మానవ హక్కులు మరి అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డివి మునిరత్నం వేలయుధం పార్థసారథి మాట్లాడుతూ... గత నాలుగు సంవత్సరాల క్రితం దళిత యువకుడు బీసీ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్న పాపానికి అమ్మాయి కుటుంబీకులు సమర్థిస్తున్నప్పటికీ అగ్రకుల పెత్తందారైనా సావిత్రమ్మ గోపీనాథులు జీర్ణించుకోలేక దళితులను గ్రామ బహిష్కరణ చేయడం ఏమిటని ప్రశ్నించారు. సంబంధంలేని విషయంలో కావాలనే దళితులపై పగబట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న సావిత్రమ్మ గోపీనాథ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. లేని పక్షములో పెద్ద ఎత్తున దళిత ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు రాజేశ్వరి, హేమలత,శ్యామల,వినోద్ కుమార్,రాజామణి, మురళి,ఆనంద్, సుబ్రహ్మణ్యం,బాధిత కుటుంబాలు పాల్గొన్నారు

సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి

విశాలాంధ్ర-చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన సోమవారం ఉదయం 8 గంటలకు అనంత తేజోమూర్తి అయిన శ్రీనివాసుడు యోగనరసింహుడి అలంకారంలో సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. వాహనం ముందు వృషభాలు, గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.సింహ వాహనం - ధైర్యసిద్ధి శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి విజయ స్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు చెబుతున్నారు.రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ముత్యపు పందిరి వాహనంపై స్వామివారు కటాక్షిస్తారు.వాహన సేవలో జేఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులతో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, కంకణ భట్టార్ బాలాజి రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయానికి పట్టు చీరలు వితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం తమిళనాడుకు చెందిన ఎస్. నాగరాజు అనే భక్తుడు 16పట్టు చీరలు, 20 పట్టు పంచెలు వితరణ చేశాడు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ మురళీధర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే వేడుకల్లో తిరుపతి క్యాడెట్‌ల ప్రతిభ

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : జనవరి 26, 2023 న డిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈక్వెస్ట్రియన్ ఈవెంట్‌లలో టూ ఏ ఆర్ వి రెజిమెంట్ ఎన్ సిసి , తిరుపతికి చెందిన రైడర్స్ మెరుగైన ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా తిరుపతి యూనిట్ కమాండింగ్ అధికారి కల్నల్ ఎన్. ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ ఎన్ సిసి 2 (ఏ) ఆర్, విఆర్ ఈజిటీ తిరుపతికి చెందిన నలుగురు క్యాడెట్‌లు ఎపి, టిఎస్ డైరెక్టరేట్ ఎన్ సిసి కి రిపబ్లిక్ డే పరేడ్ 2023 ఈక్వెస్ట్రియన్ ఈవెంట్‌లలో ప్రాతినిధ్యం వహించారని చెప్పారు. ఇందులో ఎన్ సిసి తిరుపతికి చెందిన నలుగురు క్యాడెట్‌లు ప్రశంసనీ యమైన ప్రదర్శన ఇచ్చారని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ కోసం 5 పతకాలను గెలుచుకున్నారని తెలిపారు. ఇందులో ఎస్డిటి లో జి.ప్రవల్లిక - బంగారు పతకం (అనుభవం లేని హాక్స్), జే యుఒ టి. శివ ప్రసాద్ - రజత పతకం (అనుభవం లేని అబ్బాయిల టెంట్ పెగ్గింగ్), ఎస్డిటి విభాగంలో ఎమ్ కే. నందిని - కాంస్య (వెటర్న్స్ గర్ల్స్ హ్యాక్స్), ఎస్ యు ఒ విభాగంలో వై. వినో ద్ కుమార్ రెడ్డి - 2 కాంస్య (వెటర్న్స్ బాయ్స్ డ్రెస్, వెటర్న్స్ బాయ్స్ హ్యాక్స్ విభా గంలో పతకలు సాధించారని, ఇది తిరుపతి యూనిట్ కు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇందులో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రశంసనీ యమైన విజయాలు సాదించినందుకు క్యాడెట్‌లను ఆదివారం యూనిట్‌లో కమాండింగ్ అధికారి కల్నల్‌ఎన్‌ప్రకాష్ కుమార్ పథకాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీటీఓ లు పురుషోత్తంనాయుడు, సుధీర్, యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించండి

-తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: శాసనమండలి ఎన్నికలు సజావుగా జరగడానికి రాజకీయ పార్టీలు సహకరించాలని తొట్టంబేడు తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయంలో సోమవారం వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల కమిషన్ శాసనమండలి ఎన్నికలకు ప్రకటన జారీ చేసిందన్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమల్లో ఉందన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరూ ఉల్లంఘించ కూడదన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించాలంటే రాజకీయ పార్టీలు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఎవరైనా ఈ నియమావళి ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల ప్రచారం కూడా నియమావళికి లోబడి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు, సీపీఎం నేతలు అంగేరి పుల్లయ్య, షరీఫ్, గురవయ్య, బీజేపీ నేత ప్రసాద్, గంగాధరం పాల్గొన్నారు.

శ్రీ వెంకట పద్మావతి కాలనీలో చోరీ

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : బంగారం వెండి ఆభరణాలతోపాటు నగదు అపహరణకు గురైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలో కి వెళ్తే శ్రీ వెంకట పద్మావతి కాలనీలో నివాసం ఉంటున్న నరేష్ శనివారం కుటుంబ సమేతంగా తమిళనాడు గుడికి వెళ్లి ఆదివారం రాత్రి ఇంటికి రాక తాళాలు ఇంటి తలుపులు బద్దలు కొట్టి ఉండడంతో చోరీకి గురైనట్లు బాధితులు గుర్తించి పోలీసులకు అందిం చినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న తిరుచానూరు పోలీసులు, క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ తో చేరుకుని ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిరుచానూరు ఎస్సై చిరంజీవి తెలిపారు.

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాంబాబుని తక్షణమే సస్పెండ్ చేయాలి

40 వన సమరక్షణ సంతిల్లో 2000 హెక్టార్ల వరకు జామాయిల్ ప్లాంటేషన్ కటింగ్ ఆర్డర్ తక్షణమే ఇవ్వాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి పట్టణ కేంద్రమైన సోమవారం ఉదయం 11 గంటలకు వన సంరక్షణ సమితి సభ్యులు ఆధ్వర్యంలో వెంకటగిరి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ వెంకటగిరి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో 2000 ప్లాంటేషన్లు పెండింగ్ ఉన్న ఫారెస్ట్ అధికారులు దున్నపోతుపై వర్షం వస్తున్నట్లుగా వ్యవహరిస్తా ఉన్నారని కోట్ల రూపాయలు ఫారెస్ట్ భూమిలో పంట నష్టం వస్తున్నా కనీసం సూసిస్తున్నట్లుగా వ్యవహరిస్తూ మద్దతు ధర లేనందున మేము కటింగ్ ఆర్డర్ ఇవ్వలేదని ఫారెస్ట్ అధికారులు చెప్పడం సిగ్గుచేటని 20 సంవత్సరాలుగా కటింగ్ ఆర్డర్ ఇవ్వకపోవడంతో ఫారెస్ట్ ఆదాయం కోట్ల రూపాయల నష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బసవాయిగుంట పరిధిలో ఫారెస్ట్ భూములు 620 ఎకరాలు భూకబ్జాదారులు కబ్జా చేసిన ఫారెస్ట్ అధికారులు పట్టించకపోవడం బాధాకరమని అన్నారు 2005లో వెంకటగిరి మండలం ఎండి కండ్రిగలో ఎస్టీలకు పది మందికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన ఆ భూములో ఎస్టీలు సాగు చేసుకోవడం కోసం వెళితే అక్కడ మాత్రం ఫారెస్ట్ అధికారులు ఎస్టీలను బెదిరించి భూముల్లోకి వెళ్ళనీయకుండా చేయడం ఎంతవరకు సమంజస్వని ప్రభుత్వం పట్టా పాసు బుక్కు అలాగే ఎస్టి కోటాలో బోర్లు కరెంటు సౌకర్యం కల్ పించి ఎస్టీలకు లోన్ ఇచ్చిన భూములకు కూడా అనుమతించరాదు చెప్ప డం ఎంతవరకు సమంజసం అని ఒకపక్క ఫారెస్ట్ భూమిని పెత్తందారులు భూకబ్జాదారులు కబ్జా చేసినటువంటి భూమిని కాపాడ మంటే దాని జోలికి పోరు కానీ పేదలు ఒకే కరకర దున్నుకొనటువంటి భూముల్లోకి వెళ్లి ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం చేయడం సరే ఇది కాదనన్నారు వెంకటగిరి రేంజ్ లో 40 వసంరక్షణ సమితి సభ్యులకు తక్షణమే కట్టింగ్ ఆర్డర్ ఇచ్చి కోట్ల రూపాయల పంటని ప్రభుత్వానికి మరొక పక్క సమితి సభ్యులకు పంచే విధంగా ఆర్డర్స్ తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ భూములు అన్యాయకృతం అవుతున్నట్టు కాపాడుకోవడం కోసం జాయింట్ కలెక్టర్ కలెక్టర్ మీద సాకులు చూపించి ప్రభుత్వ పారిస్తూ భూములు మొత్తం కూడా కబ్జా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు 2011 నా ఏడు కోట్ల రూపాయలు కటింగ్ ఆర్డర్ చేసినటువంటి డబ్బులని ఇప్పటి వరకు సమతుల సభ్యులకు పంచకుండా జాయింట్ అకౌంట్లో ఉందని ఫారెస్ట్ అధికారులు చెప్పి కాలయాపన చేయడం ఏడు కోట్ల విషయంపై కలెక్టర్ ఎన్ కోరి నిర్వహించి తక్షణమే ఏడు కోట్ల రూపాయలు చైర్పర్సన్ సభ్యులకు సమితి సభ్యులకు పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో నెల లోపల పరిష్కారం కాకపోతే వెంకటగిరి రేంజ్ పరి ధిలో ఉన్నటువంటి వన సంరక్షణ సమితి సభ్యులను కూడగట్టి ప్రజలే కటింగ్ ఆర్డర్ తీసుకొని భూమిని సమితి సభ్యులు దున్ని సాగు చేసుకుంటారని రేంజ్ అధికారులకు హెచ్చరిక తెలియజేశారు ఈ కార్యక్రమంలో వన సంరక్షణ సమితుల సంఘం జిల్లా కార్యదర్శి పి.బాలకృష్ణ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నదియా సిపిఐ వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి చెంగయ్య చైర్పర్సన్ సభ్యులు జే.చిరంజీవి పి.వెంకటయ్య ఆర్ వెంకటసుబ్బయ్య బి.భాస్కరు మునిస్వామి వెంకయ్య వెంకటగిరి రేంజ్ పరిధిలో ఉన్న వన సంరక్షణ సభ్యులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తలకోన దేవస్థానం చైర్మన్ కన్నుమూత

విశాలాంధ్ర - తిరుపతి: తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కోడి ఉమామహేశ్వర్ రెడ్డి .మండలంలోని ఎల్లమంద గ్రామ పంచాయతీకి చెందిన ఇతను గతంలో పలుమార్లు సర్పంచ్ గా సింగల్ విండో చైర్మన్ గా ప్రస్తుతం తలకోన బోర్డు చైర్మన్గా బాధ్యతలు వ్యవహ రిస్తూ ఉన్నారు.మృతి చెందారు ఆయన గత కొన్ని రోజుల నుంచి తీవ్ర అనారోగ్యంతో తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందు తున్నారు ఆయన శరీరం వైద్యా నికి సహకరించక పోవడంతో ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు తుది శ్వాస విడిచారు ఆయన దహన క్రియలు స్వగ్రామం ఎల్లమంద పంచాయతీ ఎర్ర వారి పాలెం మండలంలో ఎర్రావారిపాళెం మండలం యల్లమందలో తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ పాలకమండలి చైర్మెన్ ఉమామహేశ్వరరెడ్డి భౌతిక కాయానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.నివాళులు అర్పించారు.

స్పందించారు... బ్యానర్లు తొలగించారు

విశాలాంధ్ర - బుచ్చినాయుదు కండ్రిగ : మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించిన వార్త కథనం విశాలాంధ్ర పత్రికలో ప్రచరితమైన విషయం అందరికీ విధితమే ఈ విషయమై మండల డిప్యూటీ తహసిల్దార్ శివయ్య సోమవార ఎన్నికల నిబంధనలపై స్పందిస్తూ మండలంలో ఏర్పాటు చేసిన బ్యానర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య తన సిబ్బందితో ప్రధాన రోడ్లు, కూడళ్ళు, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఓటర్లను ప్రభావితం చేసే లా భారీగా ఫ్లెక్సీలు ,బ్యానర్లు ఏర్పాటు చేసిన వాటిని రాజకీయ పార్టీల నేతలు తన అభిమాన నాయకుల ఫోటోలతో ఫ్లెక్సీలు ముద్రించి శుభాకాంక్షలు తెలియజేసిన బ్యానర్లుప్రతి గ్రామంలో ఉన్న వాటిని తొలగిం చారు. ఇవిమాత్రమే కాకుండా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రకటనలకు సంబంధించిన బ్యానర్లు ను తొలగించారు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకూడదని ప్రజలకు తెలియజేశారు. ఎట్టకేలకు స్పందించారు బ్యానర్లు తొలగించారు దీనిపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్ర విఆర్ఓ ప్రసాద్,మరియు వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు దివాకర్, మాధవి, ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు మండలంలోని బి ఎన్ కండ్రిగ, కల్లివెట్టు, పల్లమాల, చల్లమాంబ పురం తమిళ్, నెలవాయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మరియు ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆప్తాల్మిక్ అధికారి నారాయణస్వామి జిల్లా అంధత్వ నివారణ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 19 మంది దృష్టిలోపం కలిగిన విద్యార్థులు గుర్తించారు వీరికి ఉచిత అద్దాలు పంపిణీకి ప్రభుత్వానికి అనుమతిని కోసం అందజేయబడినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుబ్రహ్మణ్యం ఏ ఎన్ ఎం రత్నమ్మ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

సత్యవేడులో ఏడు గ్రావెల్ టిప్పర్లు సీజ్

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో సరైన అనుమతులు లేకుండా అక్రమంగా తరలిపోతున్న ఏడు గ్రావెల్ టిప్పర్లును మైనింగ్ అధికారికి ఏడి ప్రకాష్ కుమార్ సీజ్ చేశారు.సోమవారం సత్యవేడు మండలం చెన్నేరి గ్రామం వద్ద మైన్స్ అధికారులు తనిఖీ నిర్వహించారు.ఇందులో భాగంగా సమీపంలోని క్వారీల నుంచి తమిళనాడుకు అధిక బరువుతో మరియు తమిళనాడుకు తరలించడానికి సంభందిత ఎటువంటి పత్రాలు లేని ఏడు గ్రావెల్ లారీలను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం సీజ్ చేసిన గ్రావెల్ లారీలను స్థానిక పోలీసులకు అప్పగించారు.గ్రావెల్ తరలింపులో అనుమతులు బిల్లులు లేకుండా రవాణా చేసే వారి సమాచారాన్ని తమ దృష్టికి తెస్తే కేసు నమోదు చేయడంతో పాటు చట్టపర చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రకాష్ కుమార్ స్పష్టం చేశారు.

నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం

విశాలాంధ్ర - తిరుపతి : గూడూరు పట్టణంలోని గమళ్లపాలెంలో ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో సోమవారం శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, డీఆర్ యూసీసీ సభ్యులు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా రెండుసార్లు నిరాశ్రయులకు అమ్మ జ్ఞాపకార్థం భోజనం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట వనజాకృష్ణ కల్యాణ మండపం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి యువకుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - తిరుపతి : సూళ్ళూరుపేట పట్టణంలో చికెన్ స్టాల్ లో పనిచేస్తున్న సలీం అనే వ్యక్తి పని నిమిత్తం గూడూరుకు వచ్చి తిరిగి మెమో రైల్లో సోమవారం సూళ్లూరుపేట వెళుతుండగా ఓడూరు గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు రైల్లో నుంచి కింద పడిపోయాడు. అంబులెన్స్ లో గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రాథమిక చికిత్స అందించి పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

జాతీయ మానవ హక్కుల కమీషన్ సూచించిన పనులకు ప్రాధాన్యతనివ్వాలి : కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : జాతీయ మానవ హక్కుల కమీషన్ నుండి అందిన త్రాగు నీటి, విద్యుత్, రోడ్స్, వంటి పనులకు అధికారులు ప్రాధాన్యత కల్పించి చేపట్టాలని, ఇప్పటికే చేపట్టిన పనుల వివరాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జాతీయ మానవ హక్కుల కమీషన్ కు నివేదించాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలను చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమీషన్ నుండి గూడూరు, సూళ్ళూరు పేట రెవిన్యూ డివిజన్ల పరిధిలో రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణాలు ఇప్పటికే చేపట్టామని, త్రాగు నీటికి సంబంధించి 3 కి.మీ ల పైప్ లైన్ , ఫారెస్ట్ పరిధిలో 3 ఫేస్ ఎలక్ట్రిక్ లైన్ ఏర్పాటు, రెండు చెక్ డ్యామ్ ల నిర్మా ణాలు, చెరువులలో పూడికతీత పనులకు సంబంధించి అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిం చాలని సూచించారు. జిల్లా కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమీక్షలో గూడూరు ఆర్.డి.ఓ. కిరణ్ కుమార్, సూళ్ళురుపేట ఆర్.డి.ఓ. చంద్రముని, షార్, సూళ్ళురుపేట డివిజన్ ఫారెస్ట్ అధికారులు, ఇరిగేషన్, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఎ.పి.ఎస్. పి.డి .సి.ఎల్ అధికారులు, వాకాడు, డి.వి.సత్రం, తడ, సూళ్ళురుపేట, చిట్టమూరు తహశీల్దార్లు హాజరయ్యారు.

గుడ్డుతో మంచి ఆరోగ్యం: ఇన్ ఛార్జి ఎంపీడీవో

విశాలాంధ్ర-తొట్టంబేడు: గుడ్డుతో మంచి ఆరోగ్యం లభిస్తుందని తొట్టంబేడు ఇన్ ఛార్జి ఎంపీడీవో తరుణాక్షరెడ్డి అన్నారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం స్వయం సహాయక సంఘ సభ్యులకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తరుణాక్షరెడ్డి మాట్లాడుతూ... మహిళలకు రక్తహీనత సర్వసాధారణంగా వస్తుందన్నారు. రక్త హీనత వలన మహిళల్లో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. రక్తహీనతను తగ్గించుకోవాలంటే ప్రతిరోజు మనకు అందుబాటులో ఉండే గుడ్డును ఆహారంలో తీసుకోవాలన్నారు. తొట్టంబేడు మండల పరిధిలో స్వయం సహాయక సంఘాలకు 82 యూనిట్లు పెరటి కోళ్లను మంజూరు చేసిందన్నారు. పెరటికోళ్ల పెంపకం ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. ఈ అవకాశం స్వయం సహాయక సభ్యులు వినియోగించుకోవాలని కోరారు. ఇక ఏపీఎం గురుమూర్తి మాట్లాడుతూ... రక్తహీనత వలన మహిళలు అనేక సమస్యలకు లోనవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం పంపిణీ చేసిన పెరటి కోళ్లను పెంచుకుంటే, వాటి ద్వారా ప్రతిరోజు వచ్చే కోడి గుడ్డును మహిళలు ఆహారంగా తీసుకుంటే రక్తహీనత తగ్గుతుందని చెప్పారు. కోడిగుడ్డు తీసుకోవడం వల్ల ఆరోగ్యంలో మార్పులు వస్తాయన్నారు. మహిళలు మంచి ఆరోగ్యంతో ఉండాలని ఆయన కోరుకున్నారు. సమాజంలో తల్లిపాలు తర్వాత కల్తీ లేని వస్తువు ఏదైనా ఉందంటే కోడిగుడ్డు మాత్రమేనని ఆయన చెప్పారు. గుడ్డులో పోషకాలు అనేకంగా ఉంటాయన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మండల మహిళా సమాఖ్య లీడర్లు సునీత, మునెమ్మ అకౌంటెంట్ సరిత, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ముక్కంటికి రూ.1.30కోట్ల వెండి అంబారీలు వితరణ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం నెల్లూరుకు చెందిన యాక్ట్ సంస్థ సీఈవో మల్లాడి బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రూ. 1.30కోట్ల విలువ చేసే వెండి అంబారీలను బహూకరించారు. ఆలయ ప్రాంగణం లోని 16కాళ్ల మండపం వద్ద ఈ వెండి అంబారీలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజల అనం తరం ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు ఈ వెండి అంబారీలను స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర -తొట్టంబేడు: దీర్ఘకాలంగా ఉన్న వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం నేతలు డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం తొట్టంబేడు తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డికి వీఆర్ఏల సంఘ అధ్యక్షుడు అంకయ్య, ఉపాధ్యక్షురాలు భవానీ తదితరుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా పలువురు వీఆర్ఏలు మాట్లా డుతూ... తమను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. విధుల్లో ఉంటూ మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగ భృతి కల్పించాలని కోరారు. ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని విన్నవించారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమంలో 60 ఫిర్యాదులు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం ని ఎస్పి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి 60 మంది వారి సమస్యలను స్పందన ద్వారా విన్నవించుకున్నారు. ప్రజల సమస్యకు సానుకూలంగా స్పం దించి ప్రతి ఒక్కరి కేసు విషయంలను కుశలంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో అధికారులకు ఫోన్ చేసి స్పందన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

సురుటుపల్లి ఆలయంలో కామదేను వాహనంపై మరగదాబిక వాల్మీకేశ్వర స్వామి

విశాలాంధ్ర -సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో వైభవవేతంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నాలుగవ రోజు సోమవారం ఆలయంలో కామదేను వాహనంపై మరగతాంబిక శ్రీవాల్మీకేశ్వర స్వామి మాడ వీధుల్లో విహరించారు.అంతకుముందు ఉదయం ఐదు గంటలకు యాగశాల పూజ, సాయంత్రం నాలుగు గంటలకు స్వామిఅమ్మవాళ్లకు విశేష అభిషేకం,యాగశాల పూజ, సాయంత్రం ఐదున్నరకు పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు సురుటపల్లి ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానార్చకులు కార్తికేసన్ నిర్వహించారు.సాయంత్రం 6 గంటలకు ఉత్సవ మూర్తులను వివిధ పుష్పాలతో అలంకరించి నానా విధ బంగారు ఆభరణాలను తొడిగారు.అనంతరం ఉత్సవ మూర్తుల ఊరేగింపు జరిగింది.సాయంత్రం ఏడు గంటలకు కామదేను వాహనంపై మంగళ వాయిద్యాలు నడుమ మరగతాంబిక శ్రీవాల్మీకేశ్వర స్వామి వారి గ్రామోత్సవం పురవీధుల్లో కన్నుల పండుగగా గ్రామోత్సవం నిర్వహించారు.కాగా సోమవారం నిర్వహించిన పూజా కార్యక్రమాలకు ఉభయదారులుగా చెన్నైకి చెందిన శ్రీ నరసింహులు, రేవతి దంపతులు వ్యవహరించారు.ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సురుటుపల్లి ఆలయ సభ్యులు మునివేలు,పలువురు భక్తులు పాల్గొన్నారు.